# Prof B. Ramaraju Memorial Lecture-2 Conducted at Dravidian University

తేది: 24.12.2019

ద్రావిడ విశ్వవిద్యాలయం జానపద అధ్యయన శాఖాధ్యక్షులు డా. శ్యామల గారి ఆధ్వర్యంలో ఆచార్య బి.రామరాజు మెమోరియల్ లెక్చర్-2ను నిర్వహించారు. మంగళవారం వర్శిటీ ఎమెనో భవనంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ప్రత్యేక ప్రసంగీకులుగా కర్ణాటక జానపద విజ్ఞాన విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి ఆచార్య అంబాళికె హిరియణ్ణ విచ్చేశారు.

ఈ సందర్భంగా ఆచార్య అంబాళికె హిరియణ్ణ గారు ప్రసంగిస్తూ... భారతదేశ జానపద పరిశోధనలో సైద్ధాంతిక రచనలు రాలేదని విచారం వ్యక్తం చేశారు. భారతీయులు జానపద సాహిత్యంపై పరిశోధనలు చేయాలంటే విదేశీ సైద్ధాంతిక అంశాలను అన్వయించుకొని అధ్యయనం చేస్తున్నారని, ఇకనుండి మనకంటూ ప్రత్యేక సిద్ధాంతాలు అవసరమని అన్నారు. అంతేకాక సర్వశిక్షా అభియాన్ వంటి విద్యావ్యాప్తి ప్రణాళికల గురించి కూడా తెలియజేశారు.

ధర్మనిధి ధాత ఆచార్య పులికొండ సుబ్బాచారి గారు మాట్లాడుతూ... ఆచార్య బి.రామరాజు గారు జానపద విజ్ఞానమే కాక సంస్కృతం, తెలుగు, ఉర్దూ సాహిత్యాలకు ఎనలేని సేవ చేశారని, 84 ఏళ్ళ వయసులో కూడా పరిశోధనలు చేసేవారని, ఎందరో విద్యార్థులకు చదువు చెప్పడమేగాక, విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించారని అందుకే వారి సంస్మృతి కోసం ఈ ప్రసంగం ఏర్పాటు చేశామని అన్నారు.

ద్రవిడ వర్శిటీ ఉపకులపతి ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు మాట్లాడుతూ.. జానపద విజ్ఞాన అధ్యయనం మనదైన శైలిలో సిద్ధాంతాలు చేయాలని, పరిశోధకులు ఈ మార్గంలో ప్రయత్నాలు చేయాలని అన్నారు. ముఖ్య ప్రసంగీకులకు అభినందనలు తెలిపారు.

రిజిస్ట్రార్ ఆచార్య టి. అనురాధ గారు మాట్లాడుతూ... ఇటువంటి గొప్ప వ్యక్తుల గురించి, పరిశోధనల్లో వారిని ఆదర్శంగా తీసుకోవాలని, ఈ కార్యక్రమం ఇక్కడ ఏర్పాటు చేయడం చాలా సంతోషించదగినదని, జానపద విజ్ఞాన శాఖకు అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ డీన్ ఆచార్య అంబేద్కర్, పీఠాధిపతులు, విభాగాధిపతులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


DRAVIDIAN UNIVERSITY
DEPARTMENT OF FOLKLORE AND TRIBAL STUDIES
Prof. B. RAMARAJU
MEMORIAL LECTURE-2
on
FOLK LITERATURE RESEARCH IN INDIA
by
Prof. Ambalike Hiriyanna
Prof. G. Lokanadha Reddy
Prof. G. Ambedkar


DRAVIDIAN UNIVERSITY
DEPARTMENT OF FOLKLORE AND TRIBAL STUDIES
Prof. B. RAMARAJU
MEMORIAL LECTURE-2
on
FOLK LITERATURE RESEARCH IN INDIA
Prof. Ambalike Hiriyanna
Prof. G. Lokanadha Reddy


DEPARTMENT OF FOLKLORE AND TRIBAL STUDIES
Welcomes you all to
on
Ambalike
Prof. G. Lokanadha Reddy
Vice-Chancellor, DU